


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 88 | శనివారం 29-03-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## మయన్మార్‌లో మృత్యుఘోష..

### భారీ భూకంపంలో 144 మంది మృతి



నైఫిడో: మయన్మార్ శుక్రవారంనాడు భారీ కంపాలతో చిగురులాటుగా వణికిపోయింది. 12 సెకెండ్ల వ్యవధిలో రెండు భారీ భూకంపాలు సంభవించడంతో ఆపార జననష్టం సంభవించింది. 144 మంది మృత్యువాత పడగా, 730 మందికి పైగా గాయపడినట్టు మయన్మార్ మిలటరీ ప్రభుత్వం ప్రకటించింది. భవానాల శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని వెలికితీసేందుకు సహాయక చర్యలు జరుగుతుండంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. లెక్కకు మిక్కిలిగా భవనాలు నేలమట్టం కావడం, ఆకాశహర్మ్యాలు, వంతెనలు కుప్పకూలినట్టు ఫోటోలు, వీడియోలు వెలుగుచూస్తుండగా నష్టం పెద్దఎత్తునే జరిగి ఉండవచ్చనే కథనాలు వెలువడుతున్నాయి. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.7గా నమోదు కాగా, మయన్మార్‌లోని రెండవ అతిపెద్ద నగరమైన మాండలే సమీపంలో భూకంప నమోదు కేంద్రాన్ని గుర్తించారు. తొలి భూకంపం సంభవించిన సెకన్లలోనే 6.4 తీవ్రతతో మరో భూకంపం సంభవించడంతో మరింత తీవ్రనష్టం జరిగినట్టు అధికారులు చెబుతున్నారు. మాండలేలోని రోడ్లు భారీ ఎత్తున పగుళ్లు తీయడం, హైవేలు తీవ్రంగా దెబ్బతినడం, వంతెనలు కుప్పకూలడంతో రెస్క్యూ ఆపరేషన్లకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. భూకంప తాకిడి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో క్షతగ్రాతుల తక్షణ చికిత్స కోసం అవసరమైన బ్లడ్‌కు తీవ్ర కొరత ఏర్పడిందంటూ వార్తలు వస్తున్నాయి. తొలుత మయన్మార్‌లో భూకంప తీవ్రతగా 20 మంది వరకూ మృతి చెందినట్టు మీడియా కథనాలు వచ్చినప్పటికీ అనేక భవనాలు ఊగిపోవడం, క్షణాల్లో కుప్పకూలడంతో జనం భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. నిర్మాణంలో ఉన్న 33 అంతస్తుల భవనం పేకమేడలా కుప్పకూలిపోవడంతో కార్మికులు పరుగులు పెట్టారు. శిథిలాల కింద పలువురు కార్మికులు చిక్కుకుపోయిట్టు కథనాలు వచ్చాయి. మయన్మార్, థాయ్‌లాండ్‌లో భారీ భూకంపంపై భారత్ వెంటనే స్పందించింది. రెండు దేశాలకు అవసరమని సాయం అందజేస్తామని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ప్రతి ఒక్కరి భద్రత సంక్షేమ కోసం ప్రార్థిస్తున్నట్టు మోదీ ట్వీట్ చేశారు. అన్ని విధాలా సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉండాలని అధికారులను కోరినట్టు ఆయన పేర్కొన్నారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాల్సిందిగా విదేశాంగ శాఖను కోరామని తెలిపారు. థాయ్‌లాండ్‌లోనూ భూకంపంతో 8 మంది మరణించినట్టు అధికారులు ప్రకటించారు. అయితే, ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. కాగా, థాయ్‌లాండ్‌లోని భారత ఎంబసీ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసింది. ౦66 618819218 హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని కోరింది.

## కేంద్ర ఉద్యోగులకు శుభవార్త

**డీఏ 2% పెంపు పెన్షనర్లకు డీఆర్ కూడా.. కేంద్ర క్యాబినెట్ నిర్ణయం**

**ఖరీఫ్‌లో ఫాస్ఫేట్, పొటాష్ ఎరువులపై రూ.37,216 కోట్ల సబ్సిడీ**

**నాన్-సెమీకండక్టర్ పరికరాల కోసం 22,919 కోట్లతో పీఎల్ఐ స్కీం**




**న్యూఢిల్లీ, మార్చి 28:** కేంద్ర మంత్రివర్గం కేంద్ర ప్రభుత్వోద్యోగులకు, పెన్షనర్లకు శుభవార్త ప్రకటించింది. వారికి కరువు భత్యం (డీఏ), డిఎఫ్‌లను రెండు శాతం పెంచే ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన శుక్రవారం సమావేశమైన కేంద్ర కేబినెట్ దీనితో పాటు మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుందని రైల్వే, సమాచార,ప్రసార శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకరులకు తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగులు, పెన్షనర్ల మౌలిక వేతనం/పింఛనులో డీఏ, డీఆర్ 53 శాతంగా ఉన్నాయని.. ఇప్పుడవి 55 శాతానికి పెరిగినట్లు చెప్పారు. ఏడో వేతన సంఘం సిఫారసుల ఆధారంగా.. ధరల పెరుగుదలను పరిగణనలోకి తీసుకుని మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి పెంపు అమల్లోకి వస్తుంది. దీనివల్ల 48.66 లక్షల మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు, 66.55 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందుతారని తెలిపారు. ఎనిమిదో వేతన కమిషన్ ఏర్పాటుకోసం ఎదురుచూస్తున్న వీరికి ఇప్పుడు వేతనాలు, పెన్షన్లు పెరుగుతాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అలాగే ఈ పెంపు కారణంగా కేంద్ర ఖజానాపై ఏటా రూ.6,614.04 కోట్ల భారం పడుతుందని మంత్రి చెప్పారు. కాగా.. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఫాస్ఫేట్, పొటాషియం ఎరువులపై రూ.37,216 కోట్ల సబ్సిడీ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. డీఏపీ ఎరువుల ప్రస్తుత రిటైల్ ధరలు యథాతథంగా కొనసాగుతాయి. రూ.22,919 కోట్లతో నాన్–సెమీకండక్టర్ ఎలక్ట్రానిక్స్ పరికరాలకు ఉత్పాదక ఆధారిత రాయితీ (పీఎల్ఐ) స్కీంను కూడా మంత్రివర్గం ఆమోదించింది. ఈ పరిశ్రమ ఎంతకాలంగానో ఈ నిర్ణయం కోసం ఎదురుచూస్తోందని, ఈ ప్యాకేజీ ఆరేళ్లు అమల్లో ఉంటుందని వైష్ణవ్ చెప్పారు.

## భావస్వేచ్ఛను గౌరవించాలి

**- అది ప్రాథమిక హక్కు కిందకే వస్తుంది - సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ,మార్చి28:** కవిత్వం, నాటకం, స్టేజీ ప్రదర్శనలు, వ్యంగ్యం మరియు కళల ద్వారా భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తీకరించే ప్రాథమిక హక్కుని గౌరవించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'ఏ ఖూన్ కే ప్యాసె బాత్ సునో ' అనే కవితను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హిపై గుజరాత్ పోలీసులు నమోదు చేసిన కేసును శుక్రవారం కొట్టివేసింది. వాక్‌స్వేచ్ఛ మరియు భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి కోర్టులు ముందంజలో ఉండాలని పేర్కొంది. ఉదారవాద, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కులైన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రతి విమర్శ లేదా అసమ్మతిని తమ అధికారం మరియు స్థానానికి ముప్పుగా భావించే అభద్రతా భావంతో బలహీనం చేయకూడదని జస్టిస్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాక్ స్వాతంత్ర్యంపై సహేతుకమైన ఆంక్షలు సహేతుకంగానే ఉండాలని జస్టిస్ భుయాన్ వివరించారు. ఆంక్షలు హానికరం లేదా అణచివేతగా ఉండకూడదని, స్వేచ్ఛగా మాట్లాడే ప్రాథమిక హక్కుని ఆంక్షలు కప్పివేయలేవని జస్టిస్ భుయాన్ సూటిగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి వాక్, భావ ప్రకటనా హక్కుని కాపాడటం , గౌరవించడం పోలీసుల, ప్రభుత్వాల భాధ్యత అని ధర్మాసనం ఉద్ఘాటించింది. కవిత్వం, నాటకం, సినిమాలు, రంగస్థల ప్రదర్శనలు, వ్యంగ్యం, కళలు సహా సాహిత్యం జీవితాన్ని మరింత అర్ధవంతం చేస్తుందని, వ్యక్తులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే హక్కులను గౌరవించాలని జస్టిస్ ఓకా పునరుద్ఘాటించారు. ఆరోగ్యకరమైన ,నాగరిక సమాజంలో వాక్ స్వాతంత్ర్యం అంతర్భాగమని, మెజారిటీ– వ్యక్తులు అభిమానిస్తున్నారనే కారణంతో ఒక వ్యక్తి అభిప్రాయాలను అణచివేయలేమని కోర్టు వ్యాఖ్యానించింది. పోలీసులు కూడా భిన్నాభిప్రాయాలను కాపాడాలని, అవి కూడా ప్రజాస్వామ్య విధుల్లో ఒక భాగమని కోర్టు పేర్కొంది. ఆలోచనా స్వేచ్ఛ లేకుండా భావప్రకటన లేకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 హామీ ఇచ్చిన గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం అసాధ్యం అని జస్టిస్ ఓకా పేర్కొన్నారు. పోలీసులు మరియు ప్రభుత్వం వాక్ స్వాతంత్ర్యాన్ని కాపాడటంలో విఫలమైతే కోర్టులు తప్పకుండా జోక్యం చేసుకోవాలని, పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాయకుండా చూసుకోవడం కోర్టుల విధి అని పేర్కొన్నారు. కులం మతం ఆధారంగా వివిధ వర్గాల ప్రజల మధ్య శతృత్వాన్ని పెంచుతున్నారని ఆరోపిస్తూ గుజరాత్ పోలీసులు ప్రతాప్‌గర్హిపై కేసు నమోదు చేశారు. మార్చి 3 విచారణ సమయంలో ఈ కవిత అహింసను సూచిస్తుందని మహాత్మాగాంధీ స్వయంగా అనుసరించిన మార్గమని మార్చి 3న జరిగిన విచారణలో జస్టిస్ ఓకా పేర్కొన్న సంగతి తెలిసిందే.

## సెంట్రల్ వర్సిటీ భూముల అమ్మకం అవివేకం

**- ఇది ప్రకృతి విధ్వంసకర చర్య మాత్రమే - ట్విట్టర్ వేదికగా కెటిఆర్ విమర్శలు**



**తొలి సమయం హైదరాబాద్,మార్చి28:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకపూరిత నిర్ణయం వల్ల హైదరాబాద్ నగరం ఒక పెద్ద హరిత ప్రాంతాన్ని కోల్పోనుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శిస్తూ ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్య చేశారు. కంచె–గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని అమ్మాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. అంతేకాదు, అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఒక ప్రకటనపై కూడా ఆయన స్పందించారు. నిన్న అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి, ఆ భూమిలో ఎటువంటి జంతువులు లేవని తప్పుగా పేర్కొన్నారు. అయితే, విద్యార్థులు, అధ్యాపకుల సమాచారాన్ని ప్రకారం, హైదరాబాద్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 700కు పైగా పుష్ప వృక్ష జాతులు, 10 రకాల సస్తన ప్రాణులు, 15 రకాల సరీసృపాలు , 200కి పైగా పక్షి జాతులు నివసిస్తున్నాయి. అంతేకాదు, అక్కడి శిలా నిర్మాణాలు ఏకంగా బిలియన్ సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్నాయని వివరించారు. ఈ నిర్ణయాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పుబడుతూ, ఇది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఓ విపరీతమైన నిర్ణయం. ఒక వైపు ప్రకృతి రక్షణ అంటూ మాట్లాడుతూ, మరోవైపు ప్రకృతి నాశనానికి పాల్పడటం ఆశ్చర్యకరం. ఈ భూమిని వాణిజ్య కేంద్రంగా మార్చేందుకు, భారీ భవనాలు, షాపింగ్ మాల్స్ నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇది నగర భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చే చర్య అని మండిపడ్డారు. ఈ నేపథ్యంలోఈ అవివేకపు విధానాన్ని వెంటనే విరమించుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను!అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మరో మృతదేహం గుర్తింపు




**తొలి సమయం నాగర్ కర్నూల్,మార్చి28:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు టన్నెల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు సొరంగంలో కూలిన మట్టిలో చిక్కుకుపోయి నేటికీ ఐదు వారాలు గడిచిపోయింది. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్, క్యాడవార్ డాగ్స్ వంటి రెస్క్యూ టీంలు దాదాపు 600 మంది.. మూడు స్విఫ్ట్‌ల్లో నిరంతరాయంగా సహాయక చర్యలు చేపడుతున్నా ఫలితం లేకుండా పోతుంది.

సొరంగంలో కార్మికులపై కూలిన మట్టిని తొలగించేందుకు రెస్క్యూ టీంలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఉబికి వస్తున్న ఊట నీటితో సొరంగమంతా బురదమయంగా మారడంతో పనులు ముందుకు సాగడం లేదని తెలుస్తుంది. కార్మికుల మృతదేహాలను గుర్తించేందుకు అడ్డుగా ఉన్న బోరింగ్ మిషన్‌ను కటింగ్ చేస్తూ ఎప్పటికప్పుడు లోకో ట్రైన్ ద్వారా శకలాలను బయటకు పంపిస్తున్నారు. ఇటీవల లభ్యమైన మనోజ్ కుమార్ మృతదేహానికి సమీపంలో మరో డెడ్ బాడీ ఉన్నట్లు గుర్తించిన రెస్క్యూ బృందాలు బయటకు తీసేందుకు శ్రమిస్తున్నాయి. కార్మికులకుపై పడిన బురద మట్టి, సున్నం మట్టి బిగుసుకుపోవడంతో మట్టిని తొలగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కేడవార్ డాగ్స్‌ను తెప్పించి మరోసారి సొరంగంలో పరిశీలించినా దుర్వాసన వల్ల మృతదేహాలను గుర్తించకపోయినట్టు తెలుస్తుంది. శుక్రవారం ఏడున్నర గంటల ప్రాంతంలో రెస్క్యూ బృందాలు మరోమారు టన్నెల్‌లోకి సహాయక చర్యలు చేపట్టేందుకు బయలుదేరాయి. రెస్క్యూ బృందాలు మధ్యాహ్నం తర్వాత బయటకు వచ్చే అవకాశం ఉండడంతో మనోజ్ కుమార్ మృతదేహానికి సమీపంలో ఉన్న మరో వ్యక్తి డెడ్ బాడీ వివరాలు తెలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సహాయక చర్యల పర్యవేక్షణ కోసం ప్రభుత్వం శివశంకర్ అనే ఓ ప్రత్యేక అధికారిని నియమించింది. గత మూడు రోజులుగా ఆయన సమక్షంలోనే రెస్క్యూ బృందాలు సొరంగంలో సహాయక చర్యలు చేపడుతున్నాయి.

## అర్హులందరికీ కార్డులు..సన్నబియ్యం

**మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి**



**తొలి సమయం నల్లగొండ,మార్చి28:** అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు, సన్నబియ్యం ఇస్తామన్న వాగ్దానానికి కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆ దిశగా అడుగులు వేశామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని అన్నారు. ఈ క్రమంలో ఉగాది రోజున పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు రానుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. హుజూర్‌నగర్‌లో సన్నబియ్యం పథకాన్ని మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 85 శాతం జనాభాకు సన్నబియ్యం అందనుంది. రేషన్ బియ్యాన్ని చాలామంది ఉపయోగించుకోవడం లేదు. దొడ్డు బియ్యం తినకుండా కొందరు బ్లాక్‌లో అమ్ముతున్నారు. అందుకే సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. బియ్యంతో పాటు త్వరలోనే పప్పు, ఉప్పు లాంటి ఇతర సరకులు ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఏర్పాటు చేశాం అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఎంతమందికి కావాలన్నా అర్హతను బట్టి ఇస్తున్నాం. కార్డు లేకున్నా లబ్ధిదారుల జాబితాలో పేరు ఉంటే బియ్యం ఇస్తాం. రేషన్ బియ్యంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏటా రూ.10,665 కోట్లు–ఖర్చు చేస్తున్నాయని ఉత్తమ్ తెలిపారు. ఇప్పటికే కార్డుకు అర్హుల జాబితా సిద్దం అయ్యిందన్నారు.

# ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని చాటి చెప్పిన డఫోడిల్స్ పాఠశాల అధినేత చింతల నరేందర్

**డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాలలో ఘనంగా ఇఫ్తార్ విందు**

**పాఠశాలలో ఇఫ్తార్ విందు తో పాటు పేద పిల్లల మదర్స లకు ఆర్థిక సహాయం అందజేత**

**మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం**

**డఫోడిల్స్ పాఠశాల యాజమాన్యం గొప్పదనం అని ముస్లీమ్ మత పెద్దల అభినందనలు**

**తొలిసమయం నర్సంపేట**

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో పాఠశాల లోని విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు ముస్లీమ్ మత పెద్దలకు ఇఫ్తార్ విందు, రంజాన్ తోఫలని ను అందజేసి ఇఫ్తార్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ముస్లీమ్ మత పెద్దలతో పాఠశాలలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ ముందస్తుగా అందరికి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ.. .ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో రంజాన్ ప్రముఖమైనదన్నారు.చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అభివర్ణించారు. ఈ పవిత్ర మాసం ఉపవాస దీక్షలు, ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతాయని ఈ పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసం మతసామారాస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ భిన్నత్వం లో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే మనదేశంలో కులమతాలకు అతీతంగా ఇఫ్తార్



విందులను ఇవ్వడం ఔన్నత్వానికి నిదర్శనమన్నారు. ముస్లింలంతా ఆనందోత్సహాలతో రంజాన్ పండు గను జరుపుకోవాలని కోరుతూ ఈద్ ముబారక్ శుభాకాంక్షలను తెలిపారు.అనంతరం ముస్లిం పెద్దలు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం డఫోడిల్స్ పాఠశాల యాజమాన్యం గొప్పదనం అని పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల, ఉపాధ్యాయ బృందం,ముస్లీమ్ మత పెద్దలు అబ్దుల్లా,నొమన్,రబ్బానీ, జావీద్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాకోరులకు కొమ్ము కాస్తున్న కార్పొరేషన్

**అవినీతితో అన్యాక్రాంతమైన నా భూమిని రక్షించండి**

**హై కోర్టును లెక్కచేయని వైనం**

**నా భూమి రక్షణ కొరకు పెట్టిన గోడను కూల్చివేసిన మున్సిపల్ అధికారులు**

**నా భూమి కాపాడుకోవడానికి ఆమరణ నిరహార దీక్షనే శరణ్యం**

**ప్రజా సంఘాలు, సామాజిక ఉద్యమకారులు, మీడియా ప్రగతిశీలవాదులు అండగా నిలవాలని విజ్ఞప్తి**



**తొలి సమయం వరంగల్ మర్చి 28:**

హనుమకొండ మండలం వడ్డేపల్లి శివారులోని జవాహార్ కాలనీలోని సర్వే నంబర్ 27 లో 2010 లో నేను నా కుటుంబ సభ్యులు, స్నేహితులం కలిసి 2310 చదరపు గజాల ఇంటి స్థలం కొనుగోలు చేసినామని అప్పటి నుండి అట్టి స్థలం మా స్వాధీనంలోనే ఉందని, అట్టి భూమిపై కన్నేసిన భూ ఆక్రమణ దారులు నైసోన్, వేణుగోపాల్ రెడ్డి గత మూడు సంవత్సరాల క్రితం నా భూమిలో కొంత మేరకు అక్రమంగా చొరబడి ఇంటి నిర్మాణ అనుమతి పత్రాలు తీసుకున్నారని విషయం తెలిసిన మేము ఆ పత్రాలను రద్దు చేయాలని ఎన్ని మార్లు వరంగల్ మహానగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన నా భూమి గురించి ఒక్కరోజు కూడా విచారణ చేపట్టలేదని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా నడుస్తున్న గొడవ గత వారం రోజులుగా తీవ్ర గొడవకు దారి తీసిన సందర్భంగా బాధితులు సాయిని నరేందర్, సాయిని నరసింహాయ్య ప్రజా సంఘాల నాయకులతో కలిసి హనుమకొండ జిల్లా కేంద్రం జవహర్ కాలనీలో వారి స్థలం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఎన్ని పిర్యాదులు ఇచ్చినా స్పందించకపోవడంతో భూ కబ్జాదారుల నుండి మా భూమి రక్షణ కోసం 2023 లో మేము హై కోర్టును ఆశ్రయించడమైందని, ఆ హై కోర్టు రిట్ పిటిషన్ కు భూ కబ్జాదారులు వేణుగోపాల్ రెడ్డి, జితేందర్ రెడ్డి లు కౌంటర్ దాఖలు చేసినారని, నేటికీ అట్టి రిట్ పిటిషన్ తెలంగాణ హై కోర్టులో పెండింగ్ లో ఉండగా మున్సిపల్ అధికారులు ఇచ్చిన ఇంటి నిర్మాణ అనుమతి పత్రాలను అడ్డుపెట్టుకొని అక్రమంగా మా భూమిని ఆక్రమించారని అన్నారు.

**కార్పొరేషన్ అండతో నగరం నడిబొడ్డున భూ కబ్జాకోరులు ఆగడాలు**

నగరం నడిబొడ్డున కబ్జాలు జరుగుతుంటే వాటికి మద్దతుగా వరంగల్ మహానగర మున్సిపల్ కార్పొరేషన్ వారు ఇష్టానుసారం ఇంటి నిర్మాణ అనుమతి పత్రాలు ఇస్తున్నారని, మున్సిపల్ పర్మిషన్ అంటే భూమి హక్కు పత్రానికన్నా ఎక్కువగా బావిస్తున్నారని, తప్పుడు లేదా నకిలీ భూమి పత్రాలతో మున్సిపాలిటీ పర్మిషన్ తీసుకుంటే ఆ నకిలీ పత్రాలు అసలీగా మారుతున్నాయని, పోలీసులు సైతం వారికి మునిపాలిటీ అనుమతులు ఉన్నాయని, వారు కట్టుకుంటారని, వారి జోలికి వెళ్ళరాదని బెదిరిస్తుండడంతో అక్రమార్కులకు అడ్డులేకుండా పోయిందని అన్నారు. అవినీతికి అలవాటైన మున్సిపాలిటీ వాళ్లు పర్మిషన్లు ఇచ్చి చోద్యం చూస్తున్నారని, అసలు భూమిదారులు అడిగితే ఆన్ లైన్ లో అప్లై చేస్తే పర్మిషన్ ఎవరికైనా ఇస్తామని మీకు ఏదైనా అభ్యంతరం ఉంటే కోర్టును ఆశ్రయించిండనీ అంటున్నారని అంటున్నారని, ఎంత మంది కోర్టుకు వెళ్ళగలరు? చిన్న ఇంజెక్షన్ సూట్ వేస్తే 12 నుండి 15 ఏండ్లు జరుగుతుంది. ఈలోపు చచ్చేది ఎవరు? బతికేది ఎవరని? ప్రతి మున్సిపాలిటీలో ఒక న్యాయ విభాగం ఉంటుందని ఆ లీగల్ ఆఫీసర్ ద్వారా అభ్యంతరాల వచ్చిన అనుమతులు, భూమి పత్రాలను పరిశీలంచి తప్పుడు పత్రాలు అని తేలితే అట్టి ఇంటి నిర్మాణ అనుమతులను రద్దు చేసే అధికారం మున్సిపాలిటీలకు ఉంటుందని, కానీ అవినీతికి మరిగిన మున్సిపల్ అధికారులు అవేవీ పట్టించుకోకుండా భూ కబ్జాకోరులకు, దొంగలకు కొమ్ము కాస్తున్నారని అన్నారు. ఆ విధంగా జరిగిన విధానంతోనే మా భూమి కబ్జాకు గురైందనీ అన్నారు. మాకు సరైన పత్రాలు లేక నా భూమి ఆక్రమణకు గురి కాలేదని, మున్సిపాలిటీ అధికారుల అవినీతి, పక్షపాతం వల్ల మా భూమి దురాక్రమణకు గురైందని అన్నారు. ఇలాంటి సంఘటనలు వరంగల్ మహానగర మున్సిపల్ కార్పొరేషన్ లో ఎన్నో జరుగుతున్నాయని, కానీ ఎవరికి వారు లోలోపల కుంగి పోతూ నష్టపోతున్నారు. ఇకనైనా ప్రజా ఉద్యమకారులుగా మనం ఈ వ్యవస్థపై యుద్ధం చేయడానికి సిద్ధం కావాల్సిన అవసరముందని అన్నారు. మా భూమిలో ఎలాంటి ఇంటి నిర్మాణాల అనుమతులు ఇవ్వరాదని మొదట రెండు అనుమతులు ఇచ్చినప్పుడు వరంగల్ మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం ఇచ్చినామని, మేము వినతి పత్రం ఇచ్చిన తర్వాత కూడా మరో ఏడు (7) ఇంటి నిర్మాణ అనుమతులు ఇచ్చినారు. మేము అభ్యంతరం తెలియజేస్తున్నా కూడా ఇంటి పత్రాలను పరిశీలంచకుండా మీరు ఇంటి నిర్మాణ అనుమతి పత్రాలు ఎందుకు ఇస్తున్నారని మున్సిపల్ అధికారులను ప్రశ్నించినా ఫలితం లేదని, ఈ విధంగా మా స్థలాన్ని కబ్జా చేసి కొంతమేరకు ఇళ్ల నిర్మాణం చేయడమే కాకుండా మా భూమిని రోడ్డు క్రింద చూపుతున్నారని, మా భూమిలో రోడ్డు వేయడానికి ప్రయత్నం చేస్తున్నారని కూడా అట్టి రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేయాలని మార్చి 10 న మున్సిపల్ కమీషనర్ కు పిర్యాదు చేసినామని, మేము పిర్యాదు చేసిన తర్వాత మా భూమిలో అక్రమంగా సి సి రోడ్డు నిర్మాణం చేసినారని అన్నారు. మా భూమిని రక్షించుకోవడానికి వేరే మార్గం లేక మా భూమికి అడ్డంగా ప్రహారీ గోడ నిర్మించుకున్నామని, ప్రహారీ గోడ నిర్మాణం జరుగుతున్న సేపు భూ కబ్జాదారుల గ్యాంగ్ ఎన్నో బెదిరింపులు చేసారని, పోలీసులకు పిర్యాదు చేసి బెదిరించినారని, మా భూమి రక్షణ కోసం పెట్టిన గోడను వరంగల్ మహానగర మున్సిపల్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి నోటీసు ఇవ్వకుండా బుధవారం ఉదయం కూల్చివేసినారని అన్నారు.

గత మూడు సంవత్సరాలుగా మా భూమి రక్షణ కోసం, అక్రమ ఇంటి అనుమతులు రద్దు చేయాలని ఎన్ని సార్లు పిర్యాదులు చేసినా స్పందించని వరంగల్ మహానగర మున్సిపల్ అధికారులు మా భూమి రక్షణ కోసం మేము గోడ నిర్మాణం చేసిన 24 గంటలలోనే ఎలాంటి సమాచారం ఇవ్వకుండా దుర్మార్గంగా కూల్చివేసినారు. మున్సిపల్ అధికారులు ఒక వర్గం ఫిర్యాదులపై మౌనం తీరు, ఒక వర్గం ఫిర్యాదులపై స్పందన తీరు చూస్తుంటే వీరు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడినట్లు అవగతమవుతుంది. వరంగల్ మహానగరంలో ఎన్నో అనుమతిలేని ఇండ్లు, బిల్డింగ్ లు ఉన్నాయి. అట్టి ఇళ్లకు ఇంటి నెంబర్లు ఇచ్చి ఇంటి పన్ను కూడా వసూలు చేస్తున్న అధికారులు భూమి రక్షణ కోసం మూడు ఫీట్ల ఎత్తు నిర్మించిన గోడను మాత్రం నిర్మాణ అనుమతి లేదని వెంటనే కూల్చివేసిన అధికారులు ఇప్పటికైనా భూమి పత్రాలను, మేము ఇచ్చిన పిర్యాదులపై విచారణ జరిపి మాకు.న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసారు. స్థానిక ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఇట్టి విషయమై సమగ్ర విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. భూ కబ్జాకోరుల నుండి, అవినీతి అధికారుల నుండి మా భూమిని రక్షించుకునే మార్గం కానరావడం లేదని, మా భూమిని ఆక్రమించిన భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెట్టి, సహకరించిన అధికారులపై చర్యలు తీసుకొని మా భూమిని రక్షించుకోవడానికి నాకు ఆమరణ నిరాహార దీక్ష తప్ప వేరే మార్గం కనపడడం లేదని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కె సి ఆర్ కన్నా ముందు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణా రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన నేను నేడు నా భూమిని భూ బకాసురుల నుండి రక్షించుకోవడానికి వరంగల్ మహానగర మున్సిపల్ ప్రధాన కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని అన్నారు. మా న్యాయ పోరాటానికి ప్రజా సంఘాలు, సామాజిక ఉద్యమకారులు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి.సి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ కొంగ వీరాస్వామి, న్యాయవాదులు జె జె స్వామి, జన్ను పద్మ, వివిధ ప్రజా సంఘాల నాయకులు పటేల్ వనజ, సింగారపు అరుణ, కన్నాల రవి, తాళ్ళపెల్లి ప్రవీణ్, చేతరాశి సుమన్ మహారాజ్, పోతరాజు లక్ష్మీనారాయణ, తాడూరి మోహన్, పరకాల కుమారస్వామి, ఎదునూరి రాజమౌలి, షేక్ పరీద, సద్గుణ, నేదునూరి రాజమౌళి, దొమ్మాటి ప్రవీణ్, కర్ర దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఇంటికే శ్రీరాముని తలంబ్రాలు

**తొలి సమయం దంతాలపల్లి మార్చి 28**

భద్రాచలం ప్రత్యక్షంగా వెళ్లలేని భక్తులకోసం ఇంటి దగ్గరకే భద్రాచలం శ్రీ సీతారాములస్వామి కళ్యాణ తలంబ్రాలు - అంత్రాలయ అర్చన %=ం 450 ముత్యాల తలంబ్రాలు 150/- గల సేవలను పోస్ట్ ఆఫీసు ద్వారా అందిస్తుంది. కాబట్టి ఈ రెండు రోజుల్లో ఆర్డర్ చేసుకోగలరు. ఈ విషయాన్ని సమస్త గ్రామ ప్రజలకు అందరూ గమనించగలరు.

## ఇస్తార్ విందులో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొలి సమయం రాయపర్తి మార్చి 28**

రాయపర్తి మండల కేంద్రంలో రంజాన్ పర్వదినం సందర్భంగా.. మస్జిద్-ఏ-నూర్ సదర్ సాబ్ మహమ్మద్ హుస్సేన్ ఏర్పర్చిన ఇస్తార్ విందులో ముస్లిం సోదరులతో పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు పలహారాలు తినిపించి విందులో పాల్గొన్న అనంతరం బిరాయపర్తి మండలం జగన్నాథ పల్లి గ్రామంలో, రాయపర్తి మండలం ముఖ్య నాయకులు శ్రీ నంగునూరి అశోక్ కుమార్ ఏర్పాటుచేసిన దావత్ ఏ ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు అందరితో కలిసి, సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు ఆప్యాయత అనురాగాలతో ఫలహారాలు తినిపించి, సామూహిక విందు స్వీకరించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తన జీవితాన్ని సౌధాన్ని సత్యం న్యాయం ధర్మం అనే పునాదుల మీద నిర్మింప చేసుకునేందుకు ఉపయోగపడే సాదరమే ఉపవాస వ్రతమని నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు, మత సామ్రాస్యతను పెంపొందించే పండుగ రంజాన్ అని, మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు, త్వరలో రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు అందరూ అద్భుతంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.బ్లాక్ నాయకులు, మండల నాయకులు, ముస్లిం సోదరులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో బీజేపీ ఓట్ల జైత్రను యాత్రను ఇక ఎవరు ఆపలేరు..

**సీనియర్ జర్నలిస్ట్ విఠల్**

**తొలి సమయం ఖమ్మం మర్చి 28:**




ఖమ్మంలో బిజెపి సునామీ వేగం పుంజుకుంది,దాన్ని ఆపడం ఎవరి సాధ్యం కాదని సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ ఉద్యమకారుడు విటల్ అన్నారు, ఖమ్మం కమ్యూనిస్టులకు పెట్టని కోట అన్నారు ఒకప్పుడు బీజేపీ కి కార్యకర్తలు లేరని,కాంగ్రెస్ మాత్రమే ఉండేదని కాలోజీ చానల్ లో మాట్లాడుతూ.. మోడీ అమిత్ షా వేగాన్ని ఆపడం ఎవరి తరం కాదు అన్నారు వామపక్ష బావ జాలం, నక్సలిజం సింగరేణి ఉద్యమం ఇవ్వన్నీ కాదని ఏజెన్సీ లో కూడా బీజేపీకి గుర్తింపు ఒచ్చింది అన్నారు.ఓట్ల జైత్రయాత్ర ను చూడబోతున్నాం అన్నారు

## కావాలానే మా హెూటల్‌ను టార్గెట్ చేస్తున్నారు

**బదనాం చెస్తే కస్టమర్లు ఎలా వస్తారు**

**హెూటల్ ని నమ్ముకుని 20 మంది బతుకుతున్నారు**

**స్టార్ బావార్చి హెూటల్ నిర్వాహకుడు ఇర్ఫాన్ ఆరోపణ**

**తొలిసమయం, షాద్ నగర్ :**



మార్చి 28, తనిఖీలు చేయాలంటే ముందు స్టార్ బావార్చి హెూటలే టార్గెట్ చేస్తున్నారని హెూటల్ నిర్వాహకుడు ఇర్ఫాన్ ఆరోపించారు. తనిఖీల పేరుతో తన హెూటలను బద్నాం చేస్తున్నారని స్టార్ బావార్చి హెూటల్ నిర్వాహకుడు ఇర్ఫాన్ శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వాపోయారు. తన హెూటల్ పక్కన చాలా హెూటల్స్ ఉన్నాయని కేవలం దురుద్దేశంతో మున్సిపల్ సిబ్బంది ఒక హెూటల్లోనే తనిఖీలు నిర్వహిస్తున్నారని చెప్పారు. సిబ్బంది సరాసరి తన హెూటల్కు వచ్చి తనిఖీలు చేస్తే మిగతా హెూటల్ సిబ్బంది జాగ్రత్త పడుతున్నారని చెప్పారు. ఇంతకు ముందు ఒకసారి తనిఖీలు చేసి తన హెూటల్ పేరును చెడగొట్టే ప్రయత్నం చేశారని అన్నారు. అపరిశుభ్రంగా ఉందని ఫైన్ లు రాస్తున్నారని చెప్పారు. కుళ్ళిపోయిన పదార్థాలు ఉన్నాయని ఎలా నిర్ధారించారని ప్రశ్నించారు. ఏమైనా వాసన వచ్చిందా లేక ల్యాబ్ కు పంపించి పరీక్షలు చేశారా అని ప్రశ్నించారు. పెద్ద హెూటల్ లో 10 కిలోల మాంసం కూడా తెచ్చి నిల్వ చేయకూడదా అని ప్రశ్నించారు. తన హెూటల్ ను నమ్ముకొని 20 మంది బతుకుతున్నారని, పదే పదే ఇలా తనిఖీలు చేయడం వల్ల గిరాకీ దెబ్బతింటుందని వాపోయారు. హెూటళ్లపై చాలా పెట్టుబడి పెట్టామని బదనాం చేస్తే కస్టమర్లు ఎలా వస్తారని అన్నారు. మున్సిపల్ సిబ్బంది దురుసుగా ప్రవర్తించి వస్తువులను చిందర వందరగా పడి వేశారని వాపోయారు. మున్సిపల్ సిబ్బంది ఇచ్చే సూచనలు పాటించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

# ప్రతి ఒక్కరూ బాధ్యత గల భారత పౌరులుగా
# దేశాభివృద్ధిలో భాగస్వాములమవుదాం

**ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంకై కృషి చేద్దాం**

**ఎన్ హెచ్ ఆర్ సి. నేషనల్ జనరల్ సెక్రెటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపు**

**ఘనంగా గ్రేటర్ హైదరాబాద్ ముఖ్య నాయకుల సమావేశం**

**తొలి సమయం హైదరాబాద్ మార్చి 28 :**
ప్రతి ఒక్కరూ బాధ్యత గల భారత పౌరులుగా దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ జనరల్ సెక్రెటరీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపునిచ్చారు. హైదరాబాద్ కోఠి లోని బీసీసీఇ సమావేశ మందిరంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మిడాల మురళి అధ్యక్షతన జరిగిన గ్రేటర్ హైదరాబాద్ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తీవ్రంగా కృషి చేస్తున్న తమ సంస్థలో విద్యావంతులు, మేధావులు భాగస్వాములు కావడం హర్షిస్తున్నామని ఆయన అన్నారు. భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి పెన్ను పేపర్ ద్వారా అవినీతి రహిత సమాజం కోసం రాజీలేని ఉద్యమ కార్యచరణ రూపొందించామని ఆయన అన్నారు. నేషనల్ కన్వీనర్ ఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో అనేక రాష్ట్రాలలో తమ సంస్థ బలమైన నిర్మాణం చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాముల నారాయణ మాట్లాడుతూ ప్రతి మనిషి జ్ఞానం ద్వారా ఏదైనా సాధించవచ్చని జ్ఞానాన్ని మంచికి మాత్రమే ఉపయోగించుకోవాలని, చెడు మార్గాలకు ఉపయోగిస్తే అనర్థాలు ఏర్పడతాయని, మనిషికి ఇతర జంతువులకు తేడా ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు వాల్మీకి శోభారాణి, ప్రధాన కార్యదర్శి వీరమల్ల రామ్మూర్తి, ఉపాధ్యక్షులు ఈశ్వర్ రావు, మేడ్చల్, యాదాద్రి, హనుమకొండ, నాగర్ కర్నూల్ జిల్లాల అధ్యక్షులు మర్రపు నాగార్జునరావు, ముక్కెర్ల బిక్షపతి, విసంపెల్లి నగేష్, చారగొండ బాబు, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, ఐడి కార్డ్స్ వింగ్ ఆవునూరి కిషోర్, యాదాద్రి జిల్లా అధికార ప్రతినిధి మందుల శ్రీకాంత్, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి, ఖైరతాబాద్ డివిజన్స్ అధ్యక్షులు కళ్యాణ్, మమత, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పలువురికి నియామక పత్రాలు అందించారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా: అస్మత్ ఉన్నిసా, లయన్ మురళీ మనోహర్ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ అధికార ప్రతినిధిగా: ఎస్ వి సురేష్ రెడ్డి ఉపాధ్యక్షులుగా: అర్జున్ సింగ్ సంయుక్త కార్యదర్శిగా: టి లావణ్య మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీలో స్వప్న, సంగీత, సునీత, ఉషారాణి తదితరులకు స్థానం కల్పిస్తూ నియామక పత్రాలు అందజేశారు.




# జర్నలిస్టు సంఘాలు సంక్షేమం
# ముసుగులో జర్నలిస్టు వ్యవస్థను అంగడి చేశారు

**జిల్లా మొత్తంగా జర్నలిస్టులు అంటే చులకన భావన రావడానికి సంఘాల ముసుగులో సొంత ప్రయోజనాలకు పాల్పడే వ్యక్తుల పట్ల జాగ్రత్త గా ఉండక పోవడమే..**

**జర్నలిస్టుల ఆత్మగౌర పరిరక్షణ, హక్కుల కోసం పోరాడుదాం.**

**ఇది ఇలాగే కొన సాగితే జర్నలిస్ట్ వ్యవస్థ ప్రశ్నార్థకమే**

**వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ సభ్యులు వేముల అయోధ్య రామయ్య**



**తొలి సమయం హైదరాబాద్ మార్చి 28:**
జర్నలిస్టు సంఘాలు జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలి, ఫీల్డ్ మీద కష్టపడి పనిచేసే జర్నలిస్టుల పక్షాన పనిచేసే జర్నలిస్టుల కోసం పనిచెయ్యాలని, కానీ జర్నలిస్టు సంఘాల లో ముసుగులో సొంత ప్రయోజనాలకు పాల్పడుతూ.. రాజకీయ పార్టీల ముసుగులో పనిచేస్తూ,కష్టపడి పని చేసే జర్నలిస్టుల ఆత్మగౌరవం కోసం ఇచ్చే నివేషణ స్థలాలు. డబుల్ బెడ్రూంలు అక్రిడేషన్ కార్డులను అంగడి చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రెస్ నోట్ ద్వారా ఆయన మాట్లాడుతూ..అక్రమ పద్ధతుల్లో ప్లాట్స్ కొట్టేసిన జర్నలిస్టేతర రాజకీయ వ్యక్తులు వెంటనే పేద మధ్య తరగతి కుటుంబాలకు అమ్ముకుని సొమ్ముచేసుకునే అవకాశం సంఘాల్లో పనిచేసే జిల్లా స్థాయి నాయకులే కారణం కావడం అత్యంత అసహ్యంగా ఉందని అన్నారు, సమాజం లో నేరపూరిత వాతావరణం సృష్టించడానికి సంఘాలు,నాయకులు పాల్పడడం కండించాలన్నారు.అధికార పార్టీ ఎమ్మెల్యేల ఫాలోవర్స్ కు జర్నలిస్టు ముసుగు వేసి నివేషణ స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించడం, అందుకు అధికారులు సహకరించి జర్నలిస్ట్ వ్యవస్థ లో ఘర్షణ వాతావరణాన్ని సృష్టించారని, ఇది ప్రజాస్వామ్య మనుగడకు రాజ్యాంగ వ్యవస్థకు, విరుద్ధం అన్నారు పైగా నిజం మాట్లాడే రాసే జర్నలిస్టులను మాఫియాల ద్వారా భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా 58మంది మంది అక్రి డేషన్ కార్డ్స్ పరిశీలన చేస్తే అనేక విస్తూపోయే నిజాలు రావొచ్చని అభిప్రాయాలు వ్యక్తం చేసారు. ఇటీవల 58మందికి జిల్లా కేంద్రం లో ఇచ్చిన నీవేషణ స్థలాల్లో తప్పుల తడకగా ఉన్నది అన్నారు, ప్రధాన పార్టీకల్లో పనిచేస్తూ ఇంప్లుయెన్సీని ఉపయోగించుకొని రెండు సార్లు తీసుకున్నోళ్లు, అక్రి డేషన్ కార్డ్స్ లేనోళ్ళు అసాంఘీక శక్తులు, ఫోక్సో కేసుల్లో ఉన్నోళ్లు అదేవిదంగా క్రషర్ మిల్స్, ల్యాండ్ స్యాండ్, మట్టి, మైనింగ్ మాఫియా ఫాలోవర్స్ కూడా నీవేషణ స్థలాలు పొందిన 58 మంది లిస్టులో ఉన్నారని, 58మంది అర్హత లేని వారిపై అన్యాయం జరిగిన జర్నలిస్టులు కొంతమంది జిల్లా కోర్టును మరియు ఇంకొంతమంది హైకోర్టును ఆశ్రయించారుఅన్నారు అయినా కానీ మానుకోట జిల్లాలో నీవేషణ స్థలాల్లో అవకతవకలపై జిల్లా యంత్రాంగం కానీ అధికారులు కానీ చర్యలు తీసుకోవడంలో మాత్రం చొరువు తీసుకోవడం లో నిర్లక్ష్యం వహిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. హైకోర్టు మరియు జిల్లా కోర్టు నుండి వచ్చిన తీర్పుల పై వెంటనే అధికారులు చర్యలు తీసుకొని ఈ గందరగోళానికి తెర తీయకపోతే హైకోర్టులో కంటెంప్ట్ కేసులు పడే అవకాశం లేకపోలేదు అన్నారు.ఇక నుండి కనీసం 5సంవత్సరాలైన ఫీల్డ్ మీద పనిచేయని మాయగాళ్ళకు నీవేషణ స్థలాలు ఇవ్వకుండా అధికారులు జాగ్రత్త పడాలని సూచన చేసారు

# పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డ వారికి ప్రాధాన్యత కల్పిస్తాం

**పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి**



**తొలి సమయం తొర్రూరు మార్చి 28**
నేడు పెద్ద వంగర మండల కేంద్రంలోనీ శ్రీ సాయి కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఎంపీటీసీ క్లస్టర్ మరియు గ్రామ కోఆర్డినేటర్ల పరిచయ వేదిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని,పార్టీ భవిష్యత్తు కార్యచరణ పై నాయకులకు దిశా నిర్దేశం చేసినఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..నాడు బిఆర్ఎస్ నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచింది కార్యకర్తలు మరియు సోషల్ మీడియా నాయకులే అనీ వారి త్యాగాలతో వారి కృషితో కాంగ్రెస్ పార్టీ అధికారం అధికారంలోకి వచ్చిందనీ నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు, పార్టీ నాయకులకు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని తెలిపారు,మీమీ గ్రామాలలో ఉన్న సమస్యలను నేరుగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని, స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ప్రచారాలను డేటుగా తిప్పి కొట్టాలని,పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తలకు, నాయకులకు పార్టీలో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు, సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి దిశలో పయనిస్తుందని, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని తెలిపారు, త్వరలో సమీపిస్తున్న ఎన్నికలలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పని చేసి పార్టీ బలోపేతానికి, పల్లెల అభివృద్ధికి దోహదపడాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు నెహ్రూ నాయక్, మండల కోఆర్డినెటర్లు గంజి విజయపల్ రెడ్డి, రెంటల గోవర్ధన్ రెడ్డి, వివిధ గ్రామల గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల మహిళా అధ్యక్షురాలు, వివిధ గ్రామాల యువజన అధ్యక్షులు, వివిధ గ్రామాల సోషల్ మీడియా కోఆర్డినెటర్లు, %ూవీజ% డైరెక్టర్ లు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# కోటి రూపాయలు పైనే విలువైన గంజాయి దహనం

**యువత డ్రగ్స్ మాయలో పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము**

**జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్**



**తొలి సమయం మహబూబాబాద్ మార్చి 28:**
జిల్లా వ్యాప్తంగా సీజ్ చేయబడిన ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల రూపాయలు (1,28,29,400/-) విలువైన 513 కేజీ 176 గ్రాముల గంజాయిని మహబూబాబాద్ జిల్లా పోలీసులు ధ్వంసం చేశారు కాకతీయ మెడిక్లీన్ ఏజెన్సీ, ఊర్సుగుట్ట, హన్మకొండలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ మరియు మాధకాద్రావ్యాల నిరోధక శాఖ ఆదేశాలమేరకు డ్రగ్ డిస్పోసల్ కమిటీ సభ్యుల సమక్షంలో గంజాయి దహనం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ గంద్రతి మోహన్,టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, గూడూరు సీఐ సూర్య ప్రకాష్, మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్,మరిపెడ సీఐ రాజకుమార్, అధికారులు పాల్గొన్నారు.జిల్లా వ్యాప్తంగా పోలీసులు గత కొంతకాలంగా చేపట్టిన విస్తృత తనిఖీల్లో పట్టుపడి 9 కేసులలో స్వాధీనం చేసుకున్న గంజాయిని జిల్లా మద్దకద్వావ్యాల నిరోధక చట్టం నిబంధనల ప్రకారం ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని,యువతను డ్రగ్స్ మాయలోకి దూరనీయకుండా అవగాహన కార్యక్రమాలు, కఠినమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఎవరైనా మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం గురించి సమాచారం అందిస్తే ఆ వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.


# ఇఫ్తార్ దావత్ ఏర్పాటు చేసిన మాజీ ఎంపీపీ గంపల శంకర్

**తొలి సమయం తొర్రూరు మార్చి 28**



తొర్రూరు మండలం చికటాయ పాలెం గ్రామంలో ముస్లింలకు ఘనంగా ఇస్తారు దావత్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లింల కు పరమ పవిత్రమైన మాసం రంజాన్ ముస్లిం సోదరులు రంజాన్ నెలలో ఉపవాసం ఉంటారు ఇలా రంజాన్ పరమ పవిత్రమైన మాసంగా ముస్లిం సోదరులు భావిస్తారు ఇస్లామిక్ క్యాలెండర్ లో రంజాన్ అనేది 9వ నెల ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు దీన్ని అత్యంత ముఖ్యమైన నెలగా పరిగరిస్తారు ఈ నెలలో ప్రతిరోజు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉంటారు ఆహారం పానీయం అన్నింటికీ దూరంగా ఉంటారు ఈ పవిత్ర మాసంలో ఆధ్యాత్మిక నెల రంజాన్ సమయంలో ఉపవాసం ఉండడం అనేది ముస్లిం సోదరులకు తప్పనిసరి ఆరాధన ఉపవాసం అనేవి అల్లాకు భక్తులకు చేరగా చేసే మార్గం చెప్పుకుంటారు రంజాన్ సమయంలో ఉపవాసం ఉండడానికి ఇంకా అనేక కారణాలు వివరిస్తారు రంజాన్ నెలలో ఉపవాసం ఉండడం అనేది అల్లా పట్ల భక్తిని చూపించే ఒక మార్గం అల్లా వారికి ఇచ్చిన ఆనందకరమైన జీవితానికి కృతజ్ఞతలు వ్యక్తపరిచే మార్గంగా కూడా చెప్పుకుంటారురంజాన్ నెలలో ఉపవాసం ఉండడం వల్ల ఆకలి దాహంపై నియంత్రణ వస్తుంది. తినడానికి తాగడానికి తగినంత సౌకర్యాలు లేని వారికి కష్టాలను కూడా మీరు అర్థం చేసుకోవచ్చు దీని వల్ల దానధర్మాలు చేయాలన్న ఆలోచన కూడా వస్తుంది ఇట్టి కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచంద్రునాయక్‌కి మంత్రి పదవి కేటాయించాలి
**సంపేట సురేష్ గౌడ్**




**తొలి సమయం దంతాలపల్లి మార్చ్ 28**
దంతాలపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్ మాట్లాడుతూ డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్ మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లా లోనే అత్యధిక మెజారిటీతో గెలుపొందిన వ్యక్తి విద్యావేత్త డాక్టర్ రామచంద్రనాయక్ తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని కొందరు ద్రోహులు వాడుకొని వదిలేసిన.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు. నాయకులకు కష్టాకాలంలో అండగా ఉంటూ పార్టీకి ఎన్నో సేవలు అందించిన వ్యక్తి రాంచంద్రునాయక్ ని హై కమాండ్ గుర్తించాలి. నిరంతరం ప్రజల సమస్యను పరిష్కరించే వ్యక్తి.డాక్టర్ రాంచంద్రునాయక్ గారికి మంత్రి పదవి కేటాయించాలి కాంగ్రెస్ పార్టీ కోసం పార్టీ అభివృద్ధి కోసం.కార్యకర్తల నమ్మకం కోసం.. ప్రజలకు భరోసా కోసం మానుకోట గిరిజన ఆశయాలు నెరవేర్చడం కోసం..మంత్రి పదవి ఇస్తే నియోజకవర్గానికి. రాష్ట్రానికి పార్టీకి..మంత్రిపదవికి వన్నె తెచ్చే విధంగా పని చేస్తారాని దంతాలపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్ అన్నారు.

## భూ బకాసురుడుగా టేకులపల్లి డీసీసీబీ మాజీ చైర్ పర్సన్

**ఏజెన్సీలో 80 ఎకరాలకు పైగా ఆక్రమించినట్లు సమాచారం**

**ఆర్డీఓకు ఫిర్యాదు చేసిన ఆదివాసీలు**



**తొలిసమయం, ఇల్లందు మార్చి 28 :**
టేకులపల్లి మండలం గంగారం రెవెన్యూ గ్రామ పరిధిలో భారీ స్థాయిలో ఎల్టీఆర్ కేసు నమోదైనట్లు విశ్వసనీయ సమాచారం. టేకులపల్లి మండలం బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ ఏలూరు కోటేశ్వర రావు పై కొన్ని రోజుల క్రితం కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయంలో చింతోని చెల్క గ్రామ పంచాయతీకి చెందిన ఓ గిరిజనుడు సుమారు 80 ఎకరాల వ్యవసాయ భూములను చట్ట విరుద్ధంగా కొనుగోలు చేసి 1/70 చట్టాన్ని ఉల్లంఘించినట్లు ఫిర్యాదు చేశాడు. గతంలో బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి అధ్యక్షులుగా పనిచేసిన ఎలూరి కోటేశ్వర రావు తెలుగుదేశం, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలలో కీలక నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. తనకున్న రాజకీయ పలుకుబడితో తన పేరున, తన కుటుంబ సభ్యుల పేర్లమీద భూములు కొనుగోలు చేసి పట్టాలు పొందినట్లు గంగారం రెవెన్యూ గ్రామంలోని ఆదివాసీలు చెబుతున్నారు. అంతేకాకుండా టేకులపల్లి మండల పరిధిలో దశాబ్దాల క్రితం వలస వచ్చిన కొందరు గిరిజనేతరులు 1/70 చట్టాన్ని తుంగలో తొక్కి గిరిజనులకు చెందవలసిన భూములను కొనుగోలు చేసి యదేచ్ఛగా అనుభవిస్తున్నారని, ఈ విషయం తెలిసినప్పటికీ టేకులపల్లి మండల రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆరోపిస్తున్నారు. గతంలో కూడా టేకులపల్లి మండలంలో పలువురు గిరిజనేతరులపై అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ తహసీల్దార్ కార్యాలయం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా కొందరు తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి గిరిజనులను బినామీలుగా పెట్టి వందల ఎకరాల భూములను తమ స్వాధీనంలోకి తీసుకుంటున్నారని ఆదివాసీ సంఘాల గగ్గోలు పెడుతున్నా అధికారులు పెడచెవిన పెడుతున్నారని ఆదివాసులు మండిపడుతున్నారు. ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య సైతం నియోజక వర్గ పరిధిలో గిరిజనేతరుల భూ ఆక్రమణలు ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

## కాంగ్రెస్ యువ నాయకుడు గడ్డం రాజశేఖర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్

**హాజరైన హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్**



**తొలిసమయం, కొత్తగూడెం - మార్చి 28 :**
రామవరం లోని 8 వార్డ్ 14 నంబర్ ఏరియాలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. కాంగ్రెస్ యువ నాయకుడు గడ్డం రాజశేఖర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు సందర్భంగా మైనార్టీ సోదరులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ ముఖ్య అతిధిగా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఫలహారాన్ని అందజేశారు. ప్రార్థనల అనంతరం పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. హిందూ ముస్లిం సోదరులు ఐక్యంగా కలిసి సహపంక్తి భోజనాలను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతాలు వేరైనా అందరి ఉద్దేశం ఒకటేనని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనతో గడపాలని రామ్, రహీం ఎవరైనా ఒకటేనన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా వేడుకలు జరుపుకోవడం ఎంతో శుభ పరిణామం అని ఇఫ్తార్ విందును ఏర్పాటుచేసిన రాజశేఖర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్, జమాత్ ఇస్లాం హింద్ అధ్యక్షురాలు పర్వీన్ ముస్తఫా, కొత్తగూడెం యువజన కాంగ్రెస్ టౌన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్, కొత్తగూడెం యువజన కాంగ్రెస్ టౌన్ ఉపాధ్యక్షుడు ఉరుసు శివ, ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘాలు పనిచేయాలి

**సర్వసభ్య సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి**

**తులకు వారధిగా సహకార సంఘాలు పనితీరు**

**రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలి**

**సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి**




**చిగురుమామిడి, మార్చి 28**
సహకార సంఘాలు రైతుల సంక్షేమానికి పని చేస్తూ రైతులకు సేవలందించాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్థ వార్షిక మహాసభ చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రబి సీజన్ లో రైతులు కష్టించి పండించిన వరి పంట తూకం వేయడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, గ్రామంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే మంత్రి దృష్టికి వెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.అనంతరం చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రైతుల పరస్పర సహకారంతోనే సహకార సంఘం అభివృద్ధి చెందుతుందని, రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఇప్పటికే సహకార సంఘాల ద్వారా రైతులకు పలు సేవలు అందిస్తున్నామని,పైవేటుకు దీటుగా రైతులకు పెట్రోల్,డీజిల్ అందిస్తున్నామన్నారు. రైతులకు పంట రుణాలు,విత్తనాలు,ఎరువులు,ధాన్యం విక్రయించే వరకు సంఘం ద్వారా రైతులకు సేవలందిస్తుం దన్నారు. త్వరలో గోదాం నిర్మాణం ఏర్పాటుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో రైతులకు మరిన్ని సేవలందిస్తామని చైర్మన్ రమణారెడ్డి పేర్కొన్నారు.వీలైనంత త్వరలోనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని చైర్మన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు కరివేద మహేందర్ రెడ్డి,ముద్రకోల రాజయ్య,చిట్టుమల్ల శ్రీనివాస్, తాళ్లపల్లి తిరుపతి,పోతరవేణి శ్రీనివాస్ యాదవ్,అందె స్వామి,కూతురు రవీందర్ రెడ్డి,చాడ శ్రీధర్ రెడ్డి,డిసిఓ ఆఫీస్ సీనియర్ ఇన్స్పెక్టర్ డి వనజ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భానుడి భగ భగలు

**- రోజు రోజుకి పెరుగుతున్న ఉష్ణోగ్రతలు - కాన రాని చలివేంద్రాలు**






**చర్ల, మార్చి 28**
చర్ల మండలంలో ఏప్రిల్ నెల రాకముందే భానుడి భగభగలు మొదలయ్యాయి.ఈ సంవత్సారం ఎండాకాలం ఏప్రిల్ ,మే నెలలు రాకముందే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపించడంతో చర్ల మండల వాసులు ఎండలకు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.రోజు రోజుకి పెరుగుతున్న ఉష్ణోగ్రతలపై ఇంకా రానున్న రోజుల్లో ఎండల తీవ్రత ఎలా ఉంటుందో అని చర్ల మండల వాసులు చర్చించుకుంటున్నారు. ఒకవైపు అభివృద్ధి పేరుతో ,రకరకాల కారణాలతో చెట్లను నరికి వేయడం మరోవైపు ఫ్యాక్టరీల్లో నుండి వచ్చే కాలుష్యంతో వాతావరణం లోని మార్పులతో ఎండలు బగ్గు మంటున్నాయి. ఈ ఎండలకు ఉదయం తొమ్మిది దాటిన తర్వాత వృద్ధులు చిన్న పిల్లలు బయటకు రావడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు మధ్యాహ్నం 12 దాటగానే పెరుగుతున్న ఎండ తీవ్రతకి చర్ల మండల వాసులు బయటకి రావాలంటే ఆలోచిస్తున్నారు . చర్ల మండల వాసులు ఇప్పుడే ఇలా ఉంటే రానున్న ఏప్రిల్ నెల మే నెలలో ఇంకా ఎన్ని డిగ్రీలు ఉష్ణోగ్రత ఉంటుందో అని మండల వాసులు చర్చించుకుంటున్నారు.

**కానరాని చలివేంద్రాలు**
ఒకపక్క ఎండలు రోజు రోజుకి పెరుగుతున్న చర్ల మండలం లో చలివేంద్రాలు లేకపోవటం గమనార్హం .చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల వాసులు కోరుతున్నారు చర్ల మండలము చత్తీస్గడ్ ,ఒరిస్సా సరిహద్దు రాష్ట్రాల్లో ఉండటం వలన సరిహద్దు రాష్ట్రంలో ఉన్న ప్రజలు ఏదైనా నిత్యవసరాలు అవసరమైనప్పుడు చర్ల మండలానికి రాక తప్పదం లేదు అని చర్ల మండలానికి వారు వచ్చినప్పుడు వేసవి ఎండ తాపానికి తట్టుకోవటానికి త్రాగునీటి చలివేంద్రాలు కూడా ఏర్పాటు చేయటం లేదని చర్ల మండల వాసులు వాపోతున్నారు. పాదచారులు, భిక్షాటన చేసేవారు పక్క రాష్ట్రాల నుంచి వచ్చే ప్రజలకి ఇబ్బంది కలగకుండా ఈ ఎండాకాలం వేసవి తాపాన్ని తట్టుకునే లాగా చర్ల మండలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.ఇకనైనా పంచాయతీ వారు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలైన పూనుకొని రద్దీగా ఉండే ప్రదేశాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లయితే తమ అవసరాల కోసం వచ్చిన ప్రజలు వేసవి తాపాన్ని తట్టుకొని తమ దాహార్తిని తీర్చుకుంటారని చర్ల మండల వాసులు కోరుకుంటున్నారు.

**రద్దీగా జ్యూస్ , కూల్ డ్రింక్ షాప్స్**
వేసవి తాపాన్ని తట్టుకోలేక చర్ల మండలంలో రద్దీగా జ్యూస్ సెంటర్లు కూల్ డ్రింక్ షాపులు కనిపిస్తున్నాయి ఉదయం తొమ్మిది దాటిన తర్వాత భానుడి భగభగల కి చర్ల మండల వాసులు తమ పనులు నిమిత్తం బయటకు వచ్చేసరికి భానుడు తన ప్రతాపాన్ని చూపించడంతో ప్రజలు ఒకవైపు చలివేంద్రాలు లేకపోవడంతో అక్కడే ఉన్న జ్యూస్ సెంటర్లు కూల్ డ్రింక్ షాపులకు బారులు తీరుతున్నారు వారి యొక్క దాహార్తిని తీర్చుకుంటున్నారు.

**ఎండలపై వైద్య నిపుణుల సలహాలు**
ఎండాకాలం వచ్చింది రోజు రోజుకి ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఎండవేడికి ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ ఎండాకాలం సరైనా జాగ్రత్తలు తీసుకోకుంటే తిప్పలు తప్పవంటున్నారు డాక్టర్లు. ఈ సందర్భం లో చర్ల సి హెచ్ సి డాక్టర్ .సాయి వర్ధన్ మాట్లాడుతూ ఈ వేసవికాలం ఎండలకు పలు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని అన్నారు . ముఖ్యంగా వృద్ధులు బయటకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తమ వెంటే ఒక త్రాగునీటి బాటిల్ ని పెట్టుకొని వెళ్లాలని తేలిక పాటి ఆహారాన్ని తీసుకోవాలని చెప్తున్నారు.బి పీ ,షుగర్ వ్యాధిగ్రస్తులు బయటికి వెళ్ళేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎండ తీవ్రతకు షుగర్ లెవెల్స్ పడిపోయే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకుంటూ తమ యొక్క పనులను చేసుకోవాలని ఎండ బారిన పడకుండా ఉండాలని తెలియచేసారు.

**ఎండలకు కంటి సమస్యలు**
వేసవి కాలంలో ముఖ్యంగా కళ్ళ సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందని కళ్ల దురదలు, కళ్ల ఇన్ఫెక్షన్, కళ్ల మంటలు ,కళ్ళనుండి నీరుకారటం లాంటివి ఈ ఎండల తీవ్రతకు వచ్చే అవకాశం ఉందని సాధ్యమైనంత వరకు ఎండలో ప్రయాణించకుండా ఉదయాన్నే తమ పనులు పూర్తి చేసుకోవాలని అవసరాన్ని బట్టి బయటికి వెళ్లాలని ఎవరైనా అత్యవసర పరిస్థితుల్లో తమ పనులకు బయటికి వెళ్లాల్సి వస్తే తమ కళ్ళను కూలింగ్ గ్లాసుల కంటి అద్దాల రక్షణతో కళ్ళను రక్షించుకోవాలని వైద్యులు సలహాలిస్తున్నారు .

**ఎండలకు చర్మ సంభందిత వ్యాధులు**
పెరుగుతున్న ఉష్ణోగ్రతలకి చర్మ సంబంధ వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు తెలియజేస్తున్నారు ఎండ తీవ్రతకు సూర్యుని కిరణాలు చర్మం మీద పడి ఇన్ఫెక్షన్స్ దురదలు వచ్చే అవకాశం ఉన్నదని చర్మం పైన తేమ లేకుండా చూసుకొనే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు తెలియజేస్తున్నారు. ఎక్కువగా నీటి శాతం ఉన్న పళ్ళని పళ్ళరసాలని నిరంతరం తాగుతూ ఉండాలని మజ్జిగను కూడా తాగుతూ తమ యొక్క తాపాన్ని తీర్చుకోవచ్చని వైద్యులు సలహాలు ఇస్తున్నారు.వేసవి కాలంలో ఎక్కువగా చమట రూపంలో శరీరము లోని నీరు బయటకి రావటంతో చాలావరకు అందరు డిహైడ్రషన్ బారిన పడతారని వాటి బారిన పడకుండా వీలైనంతవరకు కొబ్బరినీళ్లు ,మజ్జిగ లాంటివి త్రాగటం వలన డిహైడ్రషన్ ,విరోచనాల బారిన పడకుండా ఉండవచ్చని నిపుణులు చెప్తున్నారు . ఈ ఎండాకాలంలో సాధ్యమైనంత వరకు అందరు తేలికపాటి ఆహారాన్ని తీసుకోవాలని దానివల్ల తొందరగా ఆహారం జీర్ణం అయ్యి ఎటువంటి ఇబ్బందులు రావని వైద్యనిపులు తెలియజేస్తున్నారు. ఈ జాగ్రత్తలు అన్ని పాటించినట్లయితే ఈ ఎండాకాలం సాధారణంగా ఎదురయ్యే వడ దెబ్బ నుంచి భానుడి భగభగ ల నుంచి ప్రజలు జాగ్రత్త పడవచ్చు అని వైద్యులు సలహాలు ఇస్తున్నారు.





## 45 కేజీల ఐఈడి నిర్వీర్యం

**చర్ల, మార్చ్ 28**
తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలోని గంగలూరు పోలీస్ స్టేషన్ ప్రాంతంలో శుక్రవారం ఉదయం భద్రతా దళాల అప్రమత్తత కారణంగా పెద్ద ప్రమాదం తప్పింది. భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు అమర్చిన 45 కిలోల ఐఈడీని స్వాధీనం చేసుకుని సకాలంలో నిర్వీర్యం చేశారు.

సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ యొక్క 222వ బెటాలియన్ బృందం పలనార్ క్యాంప్ నుండి ఏరియా డామినేషన్ డ్యూటీ కోసం బయలుదేరింది. ఉదయం 08:00 నుండి 08:30 గంటల మధ్య బృందం చెర్పాల్ - పలనార్ రోడ్డు మీదుగా తిరిగి వస్తుండగా, చెర్పాల్ నుండి 2 కి.మీ దూరంలో రోడ్డు పక్కన అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించాయి. అప్రమత్తమైన దళాలు ఆ ప్రాంతాన్ని తనిఖీ చేయగా పేలుడు పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు.ఈ ఐ ఈ డి చాలా ప్రమాదకరమైనది, దానిని కమాండ్ స్విచ్‌కి అనుసంధానించారు.స్వాధీనం చేసుకున్న ఐఇడిని భద్రతా దళాల వాహనాలను లక్ష్యంగా చేసుకునే లక్ష్యంతో మావోయిస్టులు అమర్చారు. ఇది కమాండ్ స్విచ్ సిస్టమ్‌కు అనుసంధానించబడి ఉంది, దీని స్విచ్ దాదాపు 150 మీటర్ల దూరంలో దాచివుంచారు , తద్వారా ఏదైనా వాహనం దాటినప్పుడు పేలుడు సంభవించవచ్చు.ఐ ఈ డి దొరికినట్లు సమాచారం అందిన వెంటనే, బీజాపూర్ జిల్లాకు చెందిన బాంబు నిర్వీర్య దళం (బి డి ఎస్ ) , సి ఆర్ పీ ఎఫ్ 222వ బెటాలియన్‌కు చెందిన బి డి బృందం సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. తర్వాత ఐ ఈ డి ని సురక్షితంగా నిర్వీర్యం చేశారు.

## ఆరుగురు మావోయిస్టులు అరెస్ట్

**చర్ల, మార్చి 28**
తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలో నిర్వహిస్తున్న మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌లో భద్రతా దళాలు భారీ విజయం సాధించాయి. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పరారీలో ఉన్న ఆరుగురు మావోయిస్టులను అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు నిందితులను బెద్రే పోలీస్ స్టేషన్ ప్రాంతం నుంచి, ముగ్గురు నిందితులను భైర్మగఢ్ పోలీస్ స్టేషన్ ప్రాంతం నుంచి పట్టుకున్నారు.థానా బెద్రే - కిడ్నాప్ హత్య ఆరోపణలపై ముగ్గురు మావోయిస్టుల అరెస్టు ఛత్తీస్‌గఢ్ సాయుధ దళం (ఛత్తీస్‌గఢ్) కు చెందిన థానా బెడారే 18వ ఈ బెటాలియన్ సంయుక్త బృందం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎడకపల్లి నుండి పరారీలో ఉన్న ముగ్గురు మావోయిస్టులను అరెస్టు చేసింది. ఈ నిందితులు ఒక గ్రామస్థుడిని కిడ్నాప్ చేసి హత్య చేసిన కేసులో ఉన్నారు. అరెస్ట్ ఐన మావోయిస్టుల వివరాలు రమేష్ మిచ్చా (గ్రామ పార్టీ కమిటీ సభ్యుడు) - తండ్రి ఇర్పా మిచ్చా, వయస్సు 29, రాకేష్ వాచం (గ్రామ పార్టీ కమిటీ సభ్యుడు) - తండ్రి దశ వాచం, వయస్సు 23 సంవత్సరాలు, థానా బెద్రే బాజు వాచం (మిలీషియా సభ్యుడు) - తండ్రి దొగ్గా వాచం, వయస్సు 32 సంవత్సరాలు, పోలీస్ స్టేషన్ బెద్రేభైరామ్‌గఢ్ పోలీస్ స్టేషన్ - దహనం మరియు దాడి కేసులో ముగ్గురు మావోయిస్టుల అరెస్టు భైర్మగఢ్ పోలీస్ స్టేషన్ మరియు డి ఆర్ జి (జిల్లా రిజర్వ్ గార్డ్) సంయుక్త బృందం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిహాకా గ్రామం నుండి ముగ్గురు మావోయిస్టులను అరెస్టు చేసింది. వీరందరూ ఓడ్సా ఘుడ్సకల్ స్టాప్ డ్యామ్ నిర్మాణ పనుల్లో నిమగ్నమై ఉన్న వాహనాలను తగలబెట్టడం భైరమ్‌గఢ్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 08/2023 కింద ఉద్యోగులపై దాడి చేసిన కేసులో పరారీలో ఉన్నారు. అరెస్టు అయిన మావోయిస్టు - లాలు భోగామి (మిలీషియా సభ్యుడు) - తండ్రి సుఖ్‌రామ్, వయస్సు 32 సంవత్సరాలు, పోలీస్ స్టేషన్ భైరామ్‌గఢ్ ఈశ్వర్ కుపాల్ (మిలీషియా సభ్యుడు) - తండ్రి నద్గి, వయస్సు 32 సంవత్సరాలు, చిహ్కా నివాసి, పోలీస్ స్టేషన్ భైరామ్‌గఢ్ రతిరామ్ జుర్రి (మిలీషియా సభ్యుడు) - తండ్రి కోసా, వయస్సు 30 సంవత్సరాలు, పోలీస్ స్టేషన్ భైరామ్‌గఢ్ అరెస్ట్ ఐన మావోయిస్టులపై భైర్మగఢ్ పోలీస్ స్టేషన్‌లో శాశ్వత వారెంట్ పెండింగ్‌లో ఉంది.భద్రతా దళాలు అరెస్టు చేసిన ఆరుగురు మావోయిస్టులను వారిపై చట్టపరమైన చర్యలు పూర్తి చేసిన తర్వాత జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు. నిందితులందరినీ బీజాపూర్ కోర్టు ముందు హాజరుపరిచారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101